కథ

**భీమశ కరంగారికి ఈ వయసులో గడ్డు సమస్యొచ్చిపడింది!**

**''తాతయ్యా! నువ్ గాని నా పెళ్ళికి మాతో తరలి రాకపోతే ఇప్పట్లో పెళ్ళి ప్రసక్తే లేదని డైరెక్టుగా పెళ్ళివారికి ఇప్పుడే ఫోను చేసి చెప్పేస్తాను!'' అన్నాడు రాంపం !**

# పెద్దమనసు

''తొందరపడకు. కాస్త ఆలోచించడానికి ధిచ్చి తగలడు! ముందలా కూర్చో. నా తం కదూ!'' మనవడ్ని కుర్చీలో కూలేసి, తిరిగి ప చేయడం ఆరంబించాడు భీమశంకరం.

నల్లగా మెరిసిపోతూ, బలంగా, ధృడంగా గాడే చేయెత్తు మనిషి భీమశంకరానికి డెబ్బ తొమ్మిదేళ్ళంటే ఎవ్వరూ నమ్మరు! స్వార్జితం రాల పొలాన్ని స్వంతంగా వ్యవసాయం చేయి కుంటూ ఒంటరిగా పల్లెలోనే గడుపుతున్నా భార్యపోయి ఇరవై ఏళ్ళయింది! తనుంటున్న కదలి నలభై ఏళ్ళయింది! ఈ నలభై ఏళ్ళలో ప్ర జకులైన తన ముగ్గురు కొడుకులకు పెళ్ళి య్యాయి. మనుమలు పుట్టేరు. వాళ్ళకీ పెళ్ళిళ్ళవ న్నాయి. కాని ఎవరు ఎంత బతిమాలి బామా ఊహు, ససేమిరా గుమ్మం కదలి వెళ్ళలేదు! అలా తనకు తానుగా పిల్లలతో బంధాలూ తెంచుకోలేద

ఏమాటకామాట చెప్పుకోవాలంటే భీమ కరం అంటే కొడుకులకు, కోడళ్ళకు హడలు! ఎ రుగా ఎవరూ మాట్లాడరు. ఖంగు ఖంగుమంటు అతని గొంతు, ఆ వాగ్దాటి రెండోవాళ్ళని మాట్లా వ్వవు. ఎదుటివాడు ఎంతటి వాడవనీ తననుకున్న అనుకున్నట్లుగా కుండబద్దలు కొట్టినట్లు నిక్కచ్చి మొహంమీద అనేస్తాడు. ఇదిగో ఈ అనడ 'భయం' పేరుతో కొడుకులు, కోడళ్ళు పక్క తప్పుకున్నారు. ఆ ఈ భయాన్నే మసిపూసి మ డుకాయ చేసి మనవలకు తాతని ఒక 'బూచాడు' చిత్రీకరించి దూరం చేసారు అతని పిల్లలు!

భీమశంకరం మూడోకొడుకు సత్తిరాజు. స రాజు రెండోకొడుకు రాంపండు! మనవడు రాంప డంటే భీమశంకరానికి ఆరోప్రాణం. అ కుటుంబం మొత్తానికి అంతుచిక్కని వింత! కాదా! యావత్తు కుటుంబానికీ భీమశంకరం కొరకరా కొయ్యగా ఆత్మీయత ఆపేక్షల్లేని వాడిగా, లోభిగ చాంధసుడిగా, ఒక భయంకరుడిగా వారి మనసుల ముద్రపడి మెదలాడుతూ ఉంటే, ఆఫ్ట్రాల్ ఒక అర్భకుడు అదీ రాంపండుగాడు తాతదగ్గర అంత చొరవా, చనువూ ఎలా సంపాదించాడో మింగుడుపడని మిలియన్ డాలర్ క్వశ్చన్ అయి కూర్చుంది.

రాంపండు బ్యాంకులో ఉద్యోగం చేసుకుంటూ, తనకు నచ్చిన అమ్మాయిని పెద్దల ఆశీస్సులతో పెళ్ళి చేసుకోబోతున్నాడు!

పచార్లు ఆపి భుజం మీద తుండుగుడ్డతో మొహం ఒత్తుకుంటూ అనునయంగా ''అదికాదు నాన్నా, నేను ఇప్పుడు మీతో పెళ్ళికి రావడంకంటే రాకుండా ఉంటేనే మీకు మంచిది!'' అన్నాడు భీమశంకరం.

తాత చేతిని రాంపండు అందుకుని కళ్ళకద్దుకుంటూ ''అదికాదు తాతా! ఎందుకు నీకు నీవుగా మానుండి దూరమైపోతున్నావోగాని, అహ! ఏది ఏమైనా నీవు స్వయంగా పెళ్ళికి వచ్చి నన్నాశీర్వదించకపోతే నేను పెళ్ళే చేసుకోను! నీకు సంతోషమేగా?'' సీరియస్‌గా మూతిబిగించుకుని కుర్చీలో చేతులుకట్టుకు కూర్చున్నాడు రాంపండు!

''అదికాదురా పండు! నన్నర్థం చేసుకో. గతంలో మీ నాన్నల పెళ్ళిళ్ళకు కారణాలేవైనా పోలేదు. పోనీ ఈమధ్య జరిగిన మీ అన్నల పెళ్ళిళ్ళకూ వెళ్ళలేదు! ఒకవేళ నీమీద అభిమానంతో వచ్చినా అది అందరికీ కన్నెర్రా, కంటకము అవుతుంది! ఈ వయసులో దేనికీ రాజీపడి ఇమడలేని నేను, నా అలవాట్లూ రేపు పెళ్ళిలో ఇటు మిమ్మల్ని అటు పెళ్ళివార్నీ ఎక్కడ ఇబ్బందులు పెడతాయో అని నా బాధ!'' మనవడి తల ఆప్యాయంగా నిమురుతూ అన్నాడు భీమశంకరం.

కాని మనసులో ఏమూలో వెళ్ళాలన్న కాంక్ష లేకపోలేదు!

''అంతేనా?! నీ అంతటి వాడు బయలుదేరాలే గాని ఇవన్నీ ఒక సమస్యలా? అయితే బయలుదేరుతున్నావన్నమాటేగా!''

''సరేలే... ఇంతకీ మీ బాబేడీ?''

అంతవరకూ తాతా-మనవళ్ళ సంభాషణ దొంగచాటున ఆశ్చర్యంగా వింటూ, తండ్రి తన ప్రసక్తి తెచ్చేసరికి, హాల్లోని సత్తిరాజు ఉలిక్కిపడి తండ్రిగదిలోకి అణుకువగా ప్రవేశిస్తూ ''ఇ...ఇ...ఇక్కడే ఉన్నాను నాన్నగారూ'' అన్నాడు.

''ఇంతసేపూ ఎక్కడ తగలడ్డావ్? సర్లే... రేపు ఉదయం దుర్ముహూర్తం దాటింతర్వాత- అంటే ఎనిమిది గంటల తరువాత బయల్దేరండి''

''అలాగే! అలాగే... మరి మీరు... మీరు''

''నేనెలాగో అఘోరిస్తాన్లే! ఛస్తానా... పిల్ల వెధవ మొండికేశాడు!''

కొంచెం ఆనందంగా, మరికొంచెం భయం భయంగా తలాడించాడు సత్తిరాజు.

''ఎందుకుతాతా! రేపుదయం ఏడింటికే టాక్సీ గుమ్మం ముందు వాల్తుంది. ఇప్పుడే చెబుతున్నాను మీరు బయల్దేరి మమ్మల్ని కలిసేదాకా అక్కడ పట్నంలో మన పెళ్ళివారి బస్సు బయల్దేరదు. సరేనా''

''అలాగేరా తాతా!''

రాత్రి పెళ్ళివారు పంపిన ఫలహారం, బలహారంగా తీసుకోవడం చేతనో, ప్రయాణిక బడలిక వల్లో భీమశంకరానికి వేగంగా నిద్రముంచుకొచ్చింది. అకస్మాత్తుగా రాత్రి రెండుగంటలకు మెలకువ వచ్చి లేచి కూర్చున్నాడు. కటిక చీకటి, కొత్తప్రదేశం, కడుపులో గుడగుడ శబ్దం! నెత్తిన సీలింగు ఫాను తిరుగుతూ చేస్తున్న విచిత్ర లయ విన్యాసాలు, మీద పంకా తిరుగుతున్నా లెక్కచేయని మశికాల మెరుపుదాడులు. కాస్తంత దూరంలో చాపమీద పడుకుని నిద్రోతున్న గుర్నాథం గురక, ఉక్కిరి బిక్కిరి చేసి ఉన్నపాటున మంచం మీదనుండి దిగే ప్రయత్నంలో కాలిదగ్గరున్న మంచినీళ్ళ చెంబుని తన్నుకుని పడబోయి, నిలదొక్కుకుని లైటు స్విచ్ ఎక్కడుందో తెలీని తికమకలో కాలు గుర్నాథం గుండెల మీద బరువుగా మోపడం చేత, ఊపిరాడని గుర్నాథం, దెయ్యమో, దొంగో అనుకుని గట్టిగా అరుస్తూ నిస్సహాయ పరిస్థితిల్లో భీమశంకరం మోకాలు కరిచేశాడు.

''ఓర్నీ, నేన్రా-నేను! గుడ్డి వెధవా వదులు!'' అన్న భీమశంకరం భీకర గర్జనతో పూర్తి తెలివిలోకొచ్చిన గుర్నాథం ''అయ్యో మీరుటండీ! హడలి చచ్చాను... అలాగే ఉండండం''టూ స్విచ్ వేయడానికి లేచి, గోడేదో గుమ్మమేదో కనుక్కోలేక గుమ్మాన్ని గ్రుద్దుకొని కుయ్యో...మొర్రో అంటూ లైటు వేయగలిగాడు!

మోకాలు రుద్దుకుంటూ తిరిగి మంచం మీద కూర్చుంటూ ''అమ్మయ్య! భగవంతుడు ఎంత దయామయుడ్రా గుర్నాథం!'' అన్నాడు భీమశంకరం.

'మరే... నా గుండెలమీద ఆ రెండోకాలు కూడా మోపితే భగవంతుడ్ని తల్చుకోకముందే హరీ

మందును!' మనసులో అనుకున్నాడు గుర ... థం.

''వెధవా ఎందుకని అడగవేం?''

మెల్లకన్నుతో అయోమయంగా చూస్తు ... గుర్నా థంతో మళ్లీ ''గుడ్డి పీనుగా! భగవంతుడు ... పళ్ళు లేకుండా చేసాడు! ఉంటే మోకాలు రక్తప ... డలమ యిపోను! ఎంత గట్టి చిగుర్లురా నీవి! ఎ ... గుచ్చే సావో చూశావా?'' అన్న భీమశంకరాన్ని ... సాడో లేదో తెలీదుగాని తలాడించి అప్పటికే నీ ... తడి సిన చాపను ఎత్తి ఎక్కడ పడుకుందామా ... సంది గ్ధంలో ఉన్న గుర్నాథంతో ''ఇంక చాల్లే ... ! కాస్త కాలు రాస్తూ పెళ్లివారి విషయాలు చెప్పేడ ...' అన్న భీమశంకరం గొంతుకి ఆవలిస్తూ కా ... దగ్గరకు చేరాడు గుర్నాథం.

పాపం! గుర్నాథం అని పిలవబడే ఈ ... ప్పకజీవి భార్య పరాధీనురాలగుటచే వికల మనస ... డై, నా అనువారు లేక బీరకాయ పీచు సంబంధ ... భీమ శంకరం పంచన చేరి పాతికేళ్ళయింది! ఇ ... నాటి నుండి భీమశంకరానికి ఆ ఇంట ఇష్టాప ... ప్పకంగా చాకిరీ చేస్తూ ఇంత ఉడకేసి పడేస్తున్నాడు.

పెండ్లికుమారుని తాతగారికి దం ... ధానం నిమిత్తం వేపపుల్ల పంపవలసిందిగా తెల్లారి ... జుగున్న రకు ఆడపెళ్లి వారికి పంపిన వర్తమానాని ... ఇంతవ రకు సమాధానం లేదు.

''అడ్డకళ్ళ గాడిదా... రాను రాను ... బుద్ధి మందగిస్తోంది! వెధవ నాల్గు పందుం పుల్లల ... ట్రంకు పెట్టెలో పడేయడానికి పోగాలం వచ్చింద ... నీకేం, బొక్కి వెధవ్వి, మూడు పురుషుల్ల నీరు ... క్కిట బెట్టి ఉమ్మేస్తావ్! నాకేవిటి దారి? మొహం ... డగందే గుటకైనా పడదే. ఇంతమంది చచ్చారు. ఒక ... వెదురు పడదేం?'' అంటూ ఉండగా పెళ్లికూత ... మేన మామ పరుగులాంటి నడకతో ప్రవేశిస్తూ

''క్షమించాలి పెదబాబయ్యగారు... ... ర్ధమన సుతో పిల్లల్ని మన్నించాలి. మావి బొత్తి ... పట్టణ బ్రతుకులయిపోయాయి. ఎంత వేపగిం ... నా వేప పుల్ల ఒక్కటంటే ఒక్కటి పుట్టించలేక పో ... గాం!''

''ఉద్ధరించినట్లే వుంది. ఇప్పుడెలా చా ... వం?''


''అయ్యో! ఎంత మాట. ఇదిగో ... టూత్ పేస్టు...బ్రష్...''

''ఏవిటా పిసుకుడు సుద్దముద్దతో ...? అది పెట్టి తోమితేనా పళ్ళన్నీ పుటుక్కుమంటా ...! మా గొప్ప పెళ్లిపెద్దవయ్యా!''

ఏం మాట్లాడాలో తెలియక గుటకలు ... ంగుతు న్నాడు పెళ్లిపెద్ద.

''మీకేమీ చేతకాదని అర్థవయిందీ.. ఒకపని చేసి తగలడు. ఇదిగో రెండు బొగ్గుపలుక ... తీసు కుని, దానికి నాలుగు ఉప్పుగడ్డలు తగిలి ... కల్వప త్రంలో గాఢంగా నూరి ఆ చూర్ణాన్ని ... వెంటనే పంపించు. అర్థమైందా?''

గంగిరెద్దులా బుర్రూపి బ్రతుకు జీ ... వా అని భారీకాయంతో మళ్లీ పరుగులాంటి నడ ... ందుకో బోయిన పెళ్లిపెద్దకు 'ఇదిగో' అన్న భీ ... శంకరం గర్జన వినిపించి గుండాగినంత పనై పారి పోడానికి కాళ్ళు రాక నీరసంగా నిలబడిపోయాడు.



''నీ పేరేమిట న్నావ్?'' అంటూ పెళ్లిపెద్ద భుజం మీద చెయివే సాడు.

''ప...ప...పర్వ తాలు!'' ''చూడు పర్వతాలు! ఆ తోవనే సమపా ళ్ళతో కలిపిన వేడివేడి కాఫీ ఒక మరచెంబుడు పంపడం మరచిపోకు'' నవ్వుతూ అన్నాడు భీమశం కరం.

''ఓహ్హో...అదా... అన్నన్నన్నా...అలాగే... అలాగే!''

''అలాగే అంటేకాదు. ఇక్కడున్నట్టుగా రావాలి. ఇదిగో ఇంకా అక్కడ పెళ్లికుమారుడికి కత్తిరా-స్నాతక కార్యక్రమాలకి అట్టే వ్యవధి లేదు. ఈలోగా స్నానపానాదులు, పూజా పునస్కారాలు కడతేర్చుకుని సిద్ధం కావాలి. అవునయ్యా! దిక్కు మాలిన్ది అది నుయ్యే!? అగాధం లోకి నీళ్ళున్నాయి! మా తొండపిల్ల వెధవను నాల్గుచేదలు నెత్తిన పొయ్య మందామన్నా ఆ చేత బరువుకి ఆ బొక్కి వెధవ నూతిలోకి జారిపోతే బ్రహ్మహత్యాపాతకం చుట్టు కుంటుందన్న భయంతో అంటున్నాను సుమా! అంచేత మడిగా స్నానం చేయించడానికి మనవాళ్ళనే ఇద్దరు గునపాల్లాంటి గుంటవెధవల్ని రెండు చేద లిచ్చి పంపి పుణ్యం కట్టుకుందూ! 'చేదమీద చేద-చేదమీద చేద' నెత్తిన నీరు దిమ్మరించుకోపోతే గాని నాకు స్నానం చేసినట్టుండదు. మరింకా నించు న్నావేం?'' అన్న భీమశంకరం ఘీంకారానికి పెళ్లిపెద్ద పర్వతాలు ఈసారి పరుగే తీసాడు!

★★★

అంతవరకు పెద్ద గొంతుకలతో బంధుగణం చేస్తున్న కలకలం, పెద్దలు వారిస్తూ అరుస్తున్నా విన కుండా షామియానా రాటలు పట్టుకుని ఆడుతున్న పిల్లల పరుగులు, కేకల మధ్య సందడిగా ఉన్న వాతావ రణం, భీమశంకరం రాకతో ఒక్కసారి గంభీరంగా మారిపోయింది.

పురోహితుడిచ్చిన అక్షింతల్ని పాదాలకు నమ స్కారం చేస్తున్న మనవడి శిరసుపై ఉంచుతూ, ఆశీ ర్వదించి ఆప్యాయంగా గుండెలకదుముకున్నాడు భీమశంకరం! పిడికెడు అక్షింతలు పుచ్చుకుని పక్కనే పీటలమీద కూర్చున్న కొడుకు కోడలి నెత్తిపై కొద్దిగా వేసి, పెద్దకొడుకు పార్వ తీశం దారి చరాపిస్తూ ఉండగా వెనుక హుందాగా అడు గులేస్తూ పాదాభివందనం చేస్తున్న కోడళ్ళకు, మనవ లకు తదితర బంధువర్గం వారి నెత్తిన మిగిలిన అక్షిం తలు జల్లుతూ తనకోసం ప్రత్యేకించి వేసిన పాతకా లపు ఎత్తుకోళ్ళ టేకు కుర్చీపై ఠీవిగా కూర్చుంటూ మరోసారి అందర్నీ కలియజూస్తూ కండు వాతో నుదుట పట్టిన చిరు చెమటను అద్దుకు న్నాడు. అప్పటికీ కుర్చీవెనుక జేరిన గుర్నాథం అందించిన రాగిచెంబుడు మంచినీళ్ళు ఒక్కగు క్కలో ఖర్చుచేసి తనకు దూరంగా జరుగుతున్న పెద్ద కొడుకు నుద్దేశించి ''ఈసూ! వాడేడ్రా మీ తమ్ముడు వెంకటేశం? ఉదయం నుండి కనబట్టం లేదు. ఎక్కడ తగలడ్డాడు?'' తనదైన ధోరణిలో అన్నాడు భీమశంకరం.

బట్టతలమీద వున్న నాల్గు వెంట్రుకలు పీక్కుంటూ పక్కనున్న వారిని వాకబు చేసి-

''ఆడపెళ్లివారింటికి వెళ్ళాడు నాన్నగారు!'' విన యంగా అన్నాడు పార్వతీశం.

బి.వి.ఎస్. కృష్ణమోహన్

మూడోసారి కాఫీ ఫలహారాలు ఆడపెళ్లి రు పట్టుకొచ్చారు.

''నాన్నగారు ఉదయం నుండసలు ఫల మే తీసుకోలేదు. ఇటు పంపండం''టున్న ప్ర్తి శంతో ''ఒద్దురా అబ్బిగా! ఒక గంట పోయిన రు వాత అందరితో కలిసి భోజనమే చేసే రు. పన్నెండు కావొస్తోంది ఇంకా ఫలహారాలేమిట్రా బు రుగొట్టు వెధవల్లారా''

''పోనీ గ్లాసుడు పాలు పుచ్చుకోండి మా య్య గారు! నమస్కారం. వధువు మా అమ్మాం నా పేరు నీలకంఠం!'' చేతులు జోడిస్తూ భీమశ రం రెండోకొడుకుతో వస్తూ అన్నాడు పెండ్లిక ర్తె తండ్రి నీలకంఠం.

''ఓహో... కన్యాదాతలా...రావయ్యా రా. ఏవిటి విశేషం?'' నవ్వుతూ అన్నాడు భీమశ రం.

విశేషాలు ఉన్నా, ఇవని చెప్పుకోలేక, మి లేక, కక్కాలేకా పోనీ గరళకంఠుడిలా దాచుకోలేని మప రిస్థితుల్లో లేని నవ్వు మొహం మీద పు ము కుంటూ ''అంతా తమ దయ!'' అన్నా నీల కంఠం మరోసారి చేతులు జోడిస్తూ.

అప్పుడే పీటలమీదనుండి వచ్చిన సత్తిరా నీల కంఠం భుజం మీద చేయివేసి మెల్లగా అ ్నడు. ''బావగారూ... మిగతాది పంపమని రెం సార్లు కబురంపాను. ఇంకా చెల్లించాల్సిన ఖర్చుల నెత్తిన తడిపి మోపెడున్నాయ్! వెంటనే ప్ టు చేయండి!''

నీలకంఠం సత్తిరాజు చేయిపట్టుకుని ఏ చెబు దామని ప్రయత్నించి, అంతలో విరమిం కుని ''అలాగే బావగారు అలాగే'' అంటూ అప్ప ందరి దగ్గర శలవు తీసుకున్నాడు నీలకంఠం.

అలాగే అన్నాడు గాని ఆ అలాగే ఎలా తెలీక పరిస్థితి ఎటునుండి ఎటుదారి తీస్తోందో అ సంక టావస్థలో తెల్లారి నుండి కొట్టుమిట్టాడు న్నాడు నీలకంఠం.

పెళ్లివారికివ్వవలసిన మిగిలిన కట్నం సా మ్మ నల భైవేల రూపాయలు, రాత్రి బీరువాలో చినది తెల్లారి చూసేసరికి కనబడటం లేదు!

సొమ్ము పోగొట్టుకున్న దుఃఖంతోపాటు కొద్ది గంటల్లో కట్నం చెల్లించకపోతే ఎదు రయ్యే పరిణామాలు అతన్ని నిలు వునా కృంగదీసాయి. ఈ విషయం తన బంధువుల్లో అతిముఖ్యులైన ఒకరిద్ద రికి మాత్రమే తెలియపరచాడు. ఒక సమయంలో పోలీసు కంప్లయింట్ ఇవ్వమని వారు సూచించిన సలహాకు, స్వతహాగా భయస్థుడు, సాధుజీవి అయిన నీలకంఠం ఖర్మ సిద్ధాంతాన్ని ఆశ్రయించాడు. దీనివల్ల ఒరిగే మేలు దేవుడెరుగు. ముందు ఇంటా బయటా అనుమానాలు, అవమా నాలు ఎదుర్కొని కార్యాన్ని మరింత రసాభాస చేసుకోవడం, పరువు ప్రతిష్ఠ పోవడం కన్నా జరిగినదాన్ని దిగమ్రింగి సొమ్ముకోసం వేరేచోట ప్రయత్నించడం మంచిదన్న నిర్ణయానికొచ్చాడు నీలకంఠం! ఏదైతేనేం? ఈ విషయం ఎంత గుంభనంగా ఉంచుదామన్నా యథావిధిగా ఆనోటా ఈనోటా పాకి పలవలు చిలవలు వేసింది. ఆడంగులు బిగ్గరగా ఏడుపులు ప్రారంభించారు! వారిని సముదాయిస్తూ గాల్లో తిట్లు శాపనార్థాలు పెట్టారు. కొందరు వచ్చిన వాళ్ళు సూటుకేసులు, సామాన్లు వెతికారు. మరికొందరు స్వచ్ఛందంగా సామాన్లు చూపెట్టారు. కొందరు అనుమానితులయ్యారు. అవమాన భారంతో బైటకెడదామన్నా అది మరింత అనుమానానికి దారితీస్తుందని కుక్కిన పేనుల్లా పడుకున్నారు. పెళ్లికుమార్తె కంటికి మంటికి ఏకధాటిగా ఏడుస్తోంది! పెళ్లివారిల్లు ఇలా ఉదయం నుండి శోకాలు, శాపనార్థాలు, ఊరడింపులు, పరామర్శలతో తల్లడిల్లిపోతోంది.

ఈ పరిస్థితుల్లో మగపెళ్లివారికి జరపవలసిన మర్యాదలు కొద్దిగా వెనుకపడ్డాయనే చెప్పుకోవాలి.

బల్లిలాగున్న వియ్యపురాలి చెల్లెలు, మూతి ముప్ఫయ్ విరుపులు విరుస్తూ ''అబ్బాయి ఇష్టపడ్డాడు గనుక ఒప్పుకున్నాం! ఛీ...ఛీ... ఓ మంచీలేదు మర్యాదా లేదు. ఇంకా వీడి ముద్దూ ముచ్చట తీరినట్టే! గతిలేక వారి కొంపకి వచ్చినట్టుంది కాని పెళ్లికొచ్చినట్టులేదు. పేరుకు మగపెళ్లివారమేగాని మన మగాళ్ళ పౌరుషం మంటగలిసిందని'' అక్కతో బావగారి ముందు నాల్గు చితుకులు వేసి మంట రెగదోసింది! దానితో అక్కడున్న ఆడంగులు, మగాళ్ళు శివాలెక్కి ఆడపెళ్లివారిని అడుగడుగునా అవమానించడం మొదలెట్టారు. ఒకటి రెండు సందర్భాల్లో అయితే మగపెళ్లివారి ఆకతాయి గుంటలు రెచ్చిపోయి ఆడపెళ్లివారి తరపు పెద్దలపై వెటకారాలు, వెక్కిరింపులు దాటి మాట తూలడం వరకు వచ్చారు! ఇంతవరకు అయిన పెళ్లితంతులో పెత్తనమంతా తీసుకుని బల్లిలాగున్న వియ్యపురాలి చెల్లెలు పెద్ద కీచుగొంతుకతో అయినదానికి కాని దానికి 'అది మా పద్ధతి, ఇది మాకు రావలసిన లాంఛనం, ఇలా ఇవ్వవలసిన సంప్రదాయం మాకు లేదు సుమండీ!' అంటూ ఎగస్ట్రాలకు పోతూ ఆడపెళ్లివారి మీద లేని పోని ఖర్చులు రుద్ది కసి తీర్చుకుంటోంది!

★★★

''నాన్నగారు మీకు విడిదింటికి భోజనం తెప్పించేస్తాను! అసలే ఎండమండి పోతోంది. ఆ కొసకేం వెడతారు?'' అన్నాడు సత్తిరాజు.

ఆమాట వినగానే ఎండకంటే మండిపడ్డాడు భీమశంకరం!

''నాకేం కాలొంకరా? కన్నొంకరా? తెలివితక్కువగా వాగకు! వెధవ రెండిళ్లనతలే కదా పెళ్లివారి విందు! నలుగురితో పంక్తిభోజనం చేసి చాన్నాళ్ళయ్యింది. అలా వెళ్ళడం మన మర్యాద. ఒరే గుర్నాథం బయల్దేరే వెధవాయిల్ని మళ్లీ మళ్లీ పిలిపించుకోక బయల్దేరమను'' హుకుం జారీ చేశాడు భీమశంకరం.

''ముందుగా మీరు బయల్దేరండి నాన్నగారు! దగ్గరుండి అందర్నీ తీసుకువస్తాను'' భయం భయంగా అన్నాడు సత్తిరాజు.

పెద్ద రాగిచెంబు మంచినీళ్ళతో గుర్నాథం, వెనుక భీమశంకరం, కాస్త ఎడంగా అప్పటికి తయారైన బంధుగణం వివాహ భోజనానికి బయల్దేరారు.

''భోజనానికి తీసుకెళ్ళరా బడుద్ధాయి అంటే, ఆరుబయట సర్కసుడేరాల్లోకి తోలుకుపోతా వేంట్రా గుడ్డిపీనుగా!''


''భోజనానికి కదండీ మనం వెళ్లేది'' అయోమయంగా చూసి తిరిగి తన తెలివితేటలకు తానే మురిసిపోయి ''మరిక్కడే భోజనాలు'' అంటూ లోనికి దారితీశాడు గుర్నాథం!

రంగురంగుల షామియానాల మధ్య బఫే విందు భారీగా ఏర్పాట్లు చేసారు పెళ్లివారు.

''ఏవిటి, ఏవిట్రా ఇది... మన పంక్తి భోజనాలెక్కడ?''

''అవెప్పుడో పోయాయి! ఇప్పటి పేసను బఫే భోజనాలే!''

తమతో వచ్చిన బంధువులు తలో ప్లేటు తీసుకుని, వరుసలో దూరి వడ్డించుకుని, కొందరు నిలబడి, మరికొందరు అక్కడక్కడా వేసిన బెంచీలపై ప్లేట్లు పెట్టుకుని, నవ్వుతూ, తుళ్ళుతూ భోజన ప్రక్రియ ప్రారంభించారు.




కొంతసేపు ఆశ్చర్యంగా చూశాడు! తరువాత అసహ్యంగా చీదరించుకుంటూ ''ఛీ...ఛీ... ఇదేం పిండాకూడ్రా?'' అన్నాడు భీమశంకరం.

''పిండాకూడ అంటారేవిటండీ. బఫే...బఫే అంటారు దీన్ని'' సరిదిద్దాడు గుర్నాథం.

''బఫే ఏమిట్రా 'బఫే'! అడుక్కుతినే వెధవల్లాగ కంచాలట్టుకు తోసుకు తోసుకుని ఆ ఎగబడ్డం ఏవిటి? అవ్వా! ఆ తెల్లటోపీగాళ్ళ మొహాల్లోకి చూస్తూ గీసి గీసి జైల్లో ఖైదీలకు ఇంత ముద్దపడేసినట్టు వేలుడేసి చంచాలతో ఆ వడ్డనేమిటి? అంటూ, సొంటూ కుడ

ఎడమా లేకుండా ఆబగా ఆ తిళ్ళేవిటి? ఆప్యాయత, ఆదరణల మధ్య కొసరి కొసరి వడ్డించే ఆ రోజులు ఏవి? నాగరికతకు వాపోస్తే బయటపడే వింత చేష్ట లివే! ఛీ...ఛీ... అంతా కృత్రిమమే. ఇలా అభోజ నంగా ఉండిపోతాను గాని అడ్డమైన తిళ్ళు తినను. నిన్నొద్దనను, నువ్వు తిను, మళ్లీ ఆ పాపం నాకెం దుకు?'' అని వెనుదిరుగుతున్న భీమశంకరంతో-

''మీకు లేని తిండి నాకుమాత్రం ఎందుకు? పదండి పోదాం'' అంటూ వెంటబడ్డాడు గుర్నాథం!

★★★

అప్పటికి చాలాసేపట్నుంచి నలుగుతోంది వ్యవ హారం.

సత్తిరాజు సత్తెకాలపు మనిషేం కాదు. అవసర మైతే గళం విప్పి గరళం విరజిమ్మగల సమర్థుడు!

''అహ! ఫైనలుగానే చెబుతున్నాను! గత పదిహే నురోజులనుండి మిగిలినసొమ్ము అప్పుడిస్తానని, ఇప్పుడిస్తానని చెప్పి చివరకు పెళ్లిముందు సర్దుబాటు చేస్తానన్నారు. పోనీ ఎవడికేనా వస్తాయి ఇబ్బందులు అని దానికీ సరే అన్నాను. తీరా ఇప్పుడేమో మమ్మల్ని వెధవల్ని చేసి, నాలుగు కాకమ్మ కథలు చెప్పి పిల్లబొల్లి ఏడ్పులేడ్చి తెలివిగా పబ్బం గడుపుకుందామని ప్రయత్నం చేస్తున్నారు! మళ్లీ మళ్లీ చెబుతున్నాను. నేను డబ్బు మనిషినే! ఏం చేస్తారో నాకనవసరం! రెండుగంటలు టైమిస్తున్నాను. చెల్లించారా కార్యం ఒడ్డెక్కి మీ పరువు దక్కుతుంది... లేకపోతే...''

నోట మాటరాక నిస్సహాయంగా, చెమ్మగిల్లిన కళ్ళతో చేతులు జోడిస్తూ నిల్చున్న నీలకంఠంతో ఇంకా సత్తిరాజు ఏదో అనేవాడే గాని గుమ్మం దగ్గర అప్పటికే నిల్చున్న తండ్రిని చూసి గతుక్కుమని, అంతలోనే తమాయించుకుని మృదువుగా కంఠ ధ్వని మార్చుకుంటూ నీలకంఠంతో 'తమరె ళ్ళచ్చు'' అన్నాడు కుర్చీలోంచి లేచి నాలుగడుగులు వేస్తూ.

అదే కుర్చీలో కూర్చుంటూ ''ఎవర్ని వెళ్ళ మంటున్నావ్?'' అన్నాడు భీమశంకరం.

నిస్తేజంగా తలవంచుకుని గుమ్మం దాటుతున్న నీలకంఠాన్ని చూసి ''ఓయి పెద్దమనిషి, అలా పలక రించకుండా దాటేస్తున్నావేం? ఇట్రా'' పెద్దగొంతు కతో పిలిచాడు భీమశంకరం.

తప్పుని సరై, తప్పుచేసిన వాడిలా, తల వంచుకుని భీమశంకరం ఎదుట కూర్చు న్నాడు నీలకంఠం.

''నీతో తగువాడుదామని పిలిచా నోయ్! బాగా ఆలోచిస్తే అది నీ తప్పుకా దని, ప్రస్తుతం లోకం తీరే అంతని సరిపె ట్టుకున్నానులే! అదేనయ్యా... ఆ... బఫే భోజనం! ఆ వడ్డనలు, నిక్కష్టపు తిళ్ళు చూసి ఒళ్ళు మండుకొచ్చి ఆక లితో లేచొచ్చాను. పోన్లే అదీ మంచికే అయింది. మనవడి పెళ్లిమత్తులో ఏకాద శిమాటే మరిచాను'' పెద్దగా నవ్వుతూ అంటూ నీలకంఠాన్ని పరిశీలనగా చూస్తూ ''అదేవిటోయ్ అలా నీరుగారిపోతున్నావ్, ఒంట్లో బాగుండలేదా! ఏవైందర్రా?'' కాస్త ఎడంగా నిల్చుని గుసగుసలాడుతున్న కొడుకులనుద్దేశించి అడిగాడు. ''ఏరా ఈసూ! ఏవైంది?'' పెద్దకొడుకు పార్వతీశాన్ని గద్దిస్తున్నట్టుగా అడిగాడు!

దానికి సమాధానంగా సత్తిరాజు-

''నాన్నగారు దయచేసి ఈ విషయంలో జోక్యం చేసుకోకండి!'' అన్నాడు.

ఎన్నడూ ఎదుట నిలబడి మాట్లాడని కొడుకు, అదీ కాస్త పెడసరంగా మాట్లాడేసరికి ఒక్కసారి ఆశ్చ ర్యపోయాడు భీమశంకరం!

అహం దెబ్బతింది! కళ్ళు చింతనిప్పుల య్యాయి. విసురుగా లేస్తూ ''ఒళ్ళు దగ్గర పెట్టు కుని మాట్లాడు!'' అన్నాడు.


అప్పటికే ఒక నిర్ణయానికొచ్చిన అన్నదమ్ములు తండ్రితో వాగ్వివాదానికి వెనుదీయలేదు!

''అయిన వాళ్ళకు ఆకులు, కానివారికి కంచాలు అని మాదెప్పుడూ ఎంగిలాకుల బ్రతుకే! ఏనాడు మమ్మల్ని కొడుకుల్లా చూశారు కనుక?'' చెప్పిపా డుస్తున్నట్టు అన్నాడు రెండోకొడుకు వెంకటేశం!

''అవున్రా! జీతాలుగాక అడ్డమైన ఎంగిళ్ళూ మరిగి అడ్డంగా బలిసిన మీకు ఎంగిళాకులే శ్రేష్ఠం! సానుభూతి కోసం నటించకండర్రా. ఒళ్ళు మండు తుంది. ఒక్కసారి మునుకుల్లో బుర్రపెట్టి ఆలోచిం చండి. నాకంటూ జీవితం మీద కొన్ని సిద్ధాంతాలు న్నాయ్! దానికి లోబడే మీకేనాడు లోటు, లోపం లేకుండా పెంచి పెద్దచేశాను. మీ అసలు సంకటం అదికాదు. నే వెనకేసిన సొమ్ములో ఒక్కపైసా కూడా మీకు విదిలించలేదనీ, నా వెనుక పదెకరాల భూమి ఇంకా మీకు పంచి, చిప్పా, దొప్పా పట్టుకుని మీ పంచన చేరలేదనీ! అది అప్రస్తుతం! ముందా పెద్దమ నిషికి ఏం సమాధానం చెప్పదల్చుకున్నారు?''

''పెద్దమనిషి... పెద్దమనసు! కట్నం ఎగేసిన ఆ పెద్దమనిషికీ, కొడుకులమనేనా చూడకుండా అత గాడ్ని వెనకేసుకొస్తున్న మీ పెద్దమనసుకు మెచ్చి సన్మా నించవలసిందే'' అంటూ తిరిగి-

''ఇంతవరకు వచ్చింది కనుక సూటిగా చెబుతు న్నాను. కట్నం సొమ్ము ఒక గంటలో ఇవ్వకపోతే అత గాడ్ని పెళ్లిసంగతే మరచిపొమ్మనండి! ఆపైన ఎవర డ్డొస్తారో, ఎలా చక్రం అడ్డేస్తారో మేము చూస్తాం!'' నిష్కర్షగా నిర్ణయాన్ని తెలియజేస్తూ అంతవరకు తండ్రివద్ద కనబరుస్తున్న భయభక్తులు పటాపంచలు చేసి తండ్రితో ప్రత్యక్ష యుద్ధానికి కాలుదువ్వేడు సత్తి రాజు.




దానితో అగ్గిరాముడైన భీమశంకరం ''అంతవ రకు వచ్చారా! ఓయ్ నీలకంఠం, వీళ్ళనిలా వదిలెయ్ కూడదు. ముందు పోలీసులకు ఫోనుచెయ్... కట్నం కోసం యాగీ చేస్తున్నారని నేను దగ్గరుండి సాక్ష్యం ఇస్తాను! నమ్మకంగా జైల్లో తోసేస్తారు వెధవ లందర్నీ! పీడా వదిలిపోతుంది''

జేవురించిన మొహంతో అంతలోనే సంబాళిం చుకుని పచార్లు చేయడం ప్రారంభించాడు!

ఊహించని ఈ సంఘటన నీలకంఠాన్ని మరింత కుదిపేసింది. ఉన్న కొద్దిపాటి ఆశా కొడగట్టిపో యింది! దైన్యంగా... భీమశంకరంతో ''కట్నం పుచ్చుకునే వాడేకాదు, కట్నం ఇచ్చిన వాడూ నేర స్థుడే! అయ్యా, అది పిల్లనివ్వబోతున్న నాకు మర్యాదా? కన్నతండ్రిగా మీకు మర్యాదా? అన్నివి ధాలా చెడ్డవాణ్ని, నా ఖర్మానికి నన్నొదిలేయండి. అన వసరంగా నానుండి మీ కుటుంబాల్లో గొడవలెం దుకు?'' అంటూ నీరసంగా నేలపైనే చతికిలబ డ్డాడు!

''ఎప్పటి మాటో ఇది... ఇంకా నా కళ్ళముందు కదలాడుతోంది. ఇంచుమించు ఇదే సమస్యలతో ఆనాడు మా వాళ్ళు నా పెళ్లిలో చేసిన అవమానాలకు అసలే గుండెజబ్బుతో ఉన్న మా మావగారు బలైపో యారు! అలా పీటల మీద మా పెళ్లి తప్పిపో యింది. తరువాత చాలాకాలానికి పెద్దల జోక్యంతో మా వివాహం జరిగిందనుకో... ఎందుకో ఆ సంఘ టన నాలో సూటిగా నాటుకుపోయి అర్థంకాని భయాందోళనలతో నేటివరకూ ఎవరి వివాహాలకూ వెళ్ళలేదు. కాలం మారింది. మాకంటే ఆలోచనా విధానాల్లోను, ఆశయాల్లోను ఈతరం గొప్పదని విని ఆనందించాను. ఆ సంతోషం తోటే మనవడి పెళ్లి చూసి ముచ్చట పడాలని ఎంతో ఆశతో వచ్చాను. జరిగిన దానికి సిగ్గుపడుతున్నాను. లే! గుర్నాథం నాకంతా చెప్పాడు. విన్నా వుగా మావాళ్ళ తాత్పర్యం. మాన వత్వం మరచిన వాళ్ళు కక్కుర్తి గంటలో తీర్చాలట! అంతే కదర్రా?''

''లే'' అంటూ నేలపై చతికిల పడిన నీలకంఠాన్ని ఒక్కసారిగా లేపి ''పద! ఒక్క గంటలో సొమ్ము వాళ్ళ మొహాన కొడుదువుగాని'' అని అంటూ నీలకంఠం రెక్క పుచ్చుకుని పెద్దపెద్ద అంగలేస్తూ వడివడిగా గుమ్మం దాటాడు భీమశంకరం.